# రేపే కేబుల్‌బ్రిడ్జి ప్రారంభోత్సవం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

- మానేరు రివర్ ఫ్రంట్ జిల్లాకే తలమాణికం
- రెండురోజులపాటు వేడుకలు
- ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు

మానకొండూర్, జూన్ 19: అంతర్జాతీయ ప్రమాణాలతో కరీంనగర్‌లో నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఅర్ ప్రారంభించనున్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సూడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు తెలిపారు. 21, 22 తేదీల్లో నిర్వహించనున్న వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ. 224 కోట్లతో సకల హంగులతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి దేశంలోనే మూడోది కావడం గర్వకారణమన్నారు. అదేవిధంగా రూ. 450 కోట్లతో చేపడుతున్న మానేరు రివర్ ఫ్రంట్ పనులు పూర్తయితే రాబోయే రోజుల్లో కరీంనగర్ పర్యాటకంగా ఖ్యాతి గడిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల వెసులుబాటు కోసం కరీంనగర్–సదాశివపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్ చేసిన కృషి విశేషమని కొనియాడారు. ఈనెల 21,22 తేదీల్లో రెండు రోజుల పాటు కేబుల్ బ్రిడ్జి వద్ద హైదరాబాద్‌కు చెందిన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. బీ వినోద్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్‌రావు, మానకొండూర్, హుస్నాబాద్, చొప్పదండి ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సతీశ్‌బాబు, సుంకె రవిశంకర్, జడ్పీ చైర్ పర్సన్ విజయ హాజరుకానున్నారని చెప్పారు. వేడుకలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎరవేణి రామాంజనేయులు, బీఆర్‌ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్, బీఆర్‌ఎస్వీ నియోజక కన్వీనర్ గుర్రం కిరణ్‌గౌడ్, అర్బీఎస్ మండల కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి, నాయకులు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, ఉండింటి శ్యాంసన్, దండబోయిన శేఖర్, కడారి ప్రభాకర్, గంగుల రవి, వెంకటస్వామి, నెల్లి శంకర్, ఇస్కుల్ల అంజనేయులు, బొల్లం అనిల్ ఉన్నారు.



మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

# వ్యాపార లావాదేవీలను విస్తృతం చేయాలి

- జాతీయ బ్యాంకులకు దీటుగా సేవలందించాలి
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు

విద్యానగర్, జూన్ 19 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తృతం చేయాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పిలుపునిచ్చారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షలతో జిల్లాలో ఎక్కువ శాఖలను తెరవలేకపోతున్నామని, సొసైటీలను బ్యాంకు కౌంటర్లుగా మార్చి ఖాతాదారులకు బ్యాంకులతో సమానంగా అన్ని సేవలను అందించాలని పీఏసీఎస్‌లకు సూచించారు. సోమవారం నగరంలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన కేడీసీసీబీ 102వ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్‌లను కామన్ సర్వీస్ సెంటర్లుగా మార్చి 300 డిజిటల్ సేవలను ఇంటింటికీ అందజేస్తున్న తొలి సహకార బ్యాంకు తమదేనన్నారు. గ్రామస్తుల పీఏసీఎస్‌లను సీఎస్‌లుగా మార్చడంలో భాగంగా, రైతులు, ఇతర గ్రామస్తులు సీఎస్‌సీ పథకం డిజిటల్ సేవా పోర్టల్ లో జాబితా చేయబడిన సేవలను పొందవచ్చన్నారు. వీటిలో ఆధార్, పాన్ కార్డ్ ల సవరణలు, జారీ చేయడం, ఎల్‌పీజీ సిలిండర్ బుకింగ్, బ్యాంకింగ్, బీమాసేవలు తదితరాలు ఉన్నట్లు తెలిపారు. వ్యాపారాన్ని వైవిధ్యపరచడంలో భాగంగా తక్కువ ధరలకు మందులను విక్రయించేందుకు జనరిక్ మెడికల్ షాపుల (జన్ ఔషధి కేంద్రాలు) ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని పీఏసీఎస్‌లకు తెలిపారు. తన అభ్యర్థన మేరకు పీఏసీఎస్‌గా బహుళ–సేవా కేంద్రంగా డైవర్సిఫికేషన్ కోసం నాబార్డ్ సహాయం 2026 వరకు కొనసాగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు మరణించిన ప్యాక్స్ చైర్ పర్సన్ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని, అన్ని పీఏసీఎస్‌ల కంప్యూటర్ల వార్షిక నిర్వహణకు రూ.25. 80 లక్షలతో ఆర్థిక సహాయం అందించాలని డీసీసీబీ నిర్ణయించింది. సభ్యుల అభ్యర్థన మేరకు ప్యాక్స్ చైర్మన్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీ కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. అనంతరం గత ఆర్థిక సంవత్సరంలో వంద శాతం రికవరీ సాధించిన పీఏసీఎస్ చైర్మన్లు, కార్యదర్శులు చొప్పదండి (మల్లారెడ్డి), భీర్‌పూర్ (ఎం రాంచందర్ రావు), జైన (నరేష్), పోరమళ్ల (శ్రీనివాస్)ను చైర్మన్ సత్కరించారు. హుజూరాబాద్ బ్రాంచ్ (శ్యాంసుందర్ రెడ్డి), కోరుట్ల (మునవర్ అలీ), యల్లారెడ్డిపేట (స్వరూప) బ్యాంకు మేనేజర్లు వంద శాతం రికవరీ సాధించి రూ.100 కోట్ల కు పైగా వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమేశ్, సీఈవో ఎన్ సత్యనారాయణరావు, నాబార్డు డీడీఎం ఎస్ జయప్రకాష్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి లైబ్రరీకి పూర్వ వైభవం

- రూ. 1.50 లక్షలతో భవనానికి మరమ్మతు
- నేడు పునఃప్రారంభానికి సిద్ధం

*తంగళ్లపల్లిలో గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. గ్రామపంచాయతీకి చెందిన భవనంలో గ్రంథాలయాన్ని సిద్ధం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి రూ.1.50 లక్షలతో భవనానికి మరమ్మతు చేశారు. భవన మరమ్మతు పనులు, పెయింటింగ్ చేసి, సుందరంగా మార్చారు. దీంతో పాటు ఫర్నిచర్, పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచారు. నేడు పౌర పఠన మందిరాన్ని (పబ్లిక్ రీడింగ్ రూం) ప్రజా ప్రతినిధులు ప్రారంభించనున్నారు.*




ప్రారంభానికి సిద్ధమైన గ్రంథాలయ భవనం

సిరిసిల్ల రూరల్, జూన్ 19: తంగళ్లపల్లి లోని గ్రంథాలయానికి ఘన చరిత్ర ఉన్నది. 1964లోనే అద్దె భవనంలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. తర్వాత 1997లో గ్రామ పంచాయతీ స్థలంలో అప్పటి రవాణా శాఖ మంత్రి నందమూరి హరికృష్ణ, నేరెళ్ల ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య శంకుస్థాపన చేశారు. తర్వాత1998లో అప్పటి లోక్ సభ స్పీకర్ బాలయోగి, ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య ప్రారంభించారు. కొన్నేళ్లుగా నడిచిన గ్రంథాలయ తర్వాత మూలన పడింది. ఇటీవలే మంత్రి కేటీఆర్ సూచనతో గ్రంథాలయ సంస్థ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. దీంతో రూ.లక్షతో మరమ్మతు పనులు, పెయింటింగ్ చేశారు. రూ.40వేలతో ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. రూ.10వేలతో పుస్తకాలను తీసుకువచ్చారు. ఇక్కడ గ్రంథాలయ నిర్వహణకు జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి ప్రతి నెలా రూ.2వేలు అందిస్తారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లి గ్రంథాలయానికి పూర్వ వైభవం రావడంపై ఎంపీపీ పడిగెల మానస, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, పంచాయతీ పాలవ కర్గం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్‌కు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## ధూపదీప నైవేద్యం పరిధిలోకి 20 దేవాలయాలు

### ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు

వేములవాడ, జూన్ 19: వేములవాడ నియోజకవర్గంలో ధూప దీప నైవేద్యాలకు 20 దేవాలయాలకు అనుమతి మంజూరు చేయడంపై ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ పట్టణంలోని మత్తడి పోచమ్మ, శాత్రాజ్‌పల్లి సోమేశ్వరాలయం, తిప్పాపూర్ హనుమాన్ ఆలయం, నాంపల్లి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం, వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం, వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల శివ పరంధామ ఆలయం, ఫాజుల్ నగర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయం, పోశెట్టిపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి శివాలయం, సుద్దాల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, వట్టిమల్ల శివాలయం, వెంకట్రావుపేట హరిహర మహా దేవాలయం, చందుర్తి మండలంలోని చందుర్తి మహాలక్ష్మి ఆలయం, మర్రిగడ్డ శివాలయం, అభయాంజనేయ స్వామి ఆలయం, రుద్రంగిలోని శివ భక్త మార్కండేయ ఆలయం, కథలాపూర్ మండలంలోని భూషణ్ రావుపేట మహాంకాళి మాత ఆలయం, భీమారం మండలంలోని రాజలింగంపేట రాజరాజేశ్వర స్వామి ఆలయం, వెంకట్రావుపేటలోని హరిహర మహాదేవ ఆలయం, వోడ్యాడ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయాలు ధూప దీప నైవేద్యాల కింద ఎంపికయ్యాయని చెప్పారు. నియోజక వర్గంలో మొత్తం 56 దేవాలయాలను ధూపదీప నైవేద్యాల కింద ఎంపిక చేసిన సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి కేటీఆర్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ఎమ్మెల్యే రమేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీవకోటికి చెట్టే ఆధారం

- గ్రీన్ చాలెంజ్‌లో విరివిగా మొక్కలు నాటాలి
- మొక్కలు నాటి సంరక్షిస్తున్న వారికి అభినందనలు
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధరలో తెలంగాణ హరితోత్సవం

గంగాధర, జూన్ 17 : జీవకోటికి చెట్టే ఆధారమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గంగాధర మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ హరితోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి, విద్యార్థులకు మొక్కలు అందజేశారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా సంరక్షిస్తున్న వన సేవకులను సన్మానిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామాల్లో ఉద్యమంగా మొక్కలు నాటడంతో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పచ్చనిహారంగా మారిందన్నారు. ఎంపీ సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్హోత్ర, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్, సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, ఉపసర్పంచ్ నాగలక్ష్మి, నాయకులు తాళ్ల సురేశ్, గాలిపెల్లి శ్రీనివాస్, సముద్రాల అజయ్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్–2023లో భాగంగా నాలుగో రోజు సోమవారం వివిధ క్రీడాంశాల్లో పరీక్షలు నిర్వహించామని కన్వీనర్ ఆచార్య రాజేశ్ కుమార్ పేర్కొన్నారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి జరిగిన పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో మొత్తం 255 లో పురుషులు–254, ఒక మహిళ హాజరయ్యారని చెప్పారు. ఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం వరప్రసాద్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే, వాకర్స్ అసియేషన్ అభ్యర్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆచార్య జె ప్రభాకర్ రావు, డాక్టర్ వీ రమేశ్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ నజీముద్దీన్ మునావర్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ గద్దె సత్యనారాయణ, పీడీ విజయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పీ ప్రసాద్, కరీంనగర్ ప్రభుత్వ మహిళా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్‌రావు, పీడీ హరిరాం, అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు దొంగల అరెస్ట్

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 19: పట్టణంలో దొంగతనాలు చేస్తున్న నలుగురిని సోమవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి నాలుగున్నర తులాల బంగారం, వెండి వస్తువులు, ద్విచక్రవాహనం, ఆటో స్వాధీనం చేసుకున్నారు. పోలీసుస్టేషన్‌లో వివరాలను వన్‌టౌన్ సీఐలు ప్రమోద్‌రావు, ప్రసాద్‌రావు వెల్లండించారు. గోదావరిఖనిలోని కాకతీయనగర్‌కు చెందిన ఐత వెంకటేశ్, పైంక్లయిన్ నివాసి బెజ్జంకి పృథ్వీరాజ్, జ్యోతినగర్ వాసి రేణిగుంట రవితేజ, తిలక్‌నగర్ డౌన్‌కు చెందిన తాడబోయిన సాయిక్రిష్ణ వ్యసనాలకు బానిసలుగా మారారు. జల్సాల కోసం ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. గోదావరిఖని ఆర్జీసీ బస్టాండ్ వద్ద ఆటోలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. వెంటనే వారిని ఆదుపులోకి తీసుకోని విచారించి వారి వద్ద ఉన్న సొత్తును స్వాధీనం చేసుకొని దొంగలను పట్టుకున్న ఎస్ఐ రమేశ్, ఏఎస్ఐ మల్లయ్య, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్స్ గోపతి వెంకటేశ్, తీట్ల శ్రీనివాస్, సురేశ్‌ను అభినందించారు.